




## నాణ్యత గుర్తింపునకే సాంకేతికత

**వింజనంపాడు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే:** వస్తువుల అంతర్గత లోపాలు, నాణ్యతను గుర్తించేందుకు అధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడుతోందని కోస్టల్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ కంపెనీ ఎండీ ఇంద్రసేన అన్నారు. ప్రతి వస్తువును సమగ్రంగా తనిఖీ చేసేందుకు ఆరు రకాల పద్ధతులున్నాయని చెప్పారు. వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలోని మెకానికల్ విద్యార్థులకు ఆయన నాన్‌డిస్ట్రక్టివ్ టెస్టింగ్ మెథడ్స్‌పై జరిపిన అవగాహన సదస్సులో పాల్గొని పలు సూచనలు చేశారు. అయస్కాంత పరిజ్ఞానం, అల్ట్రాసానిక్ పరీక్ష తదితర విధానాలపై విద్యార్థులు తర్ఫీదు పొందాలని చెప్పారు. ఇందులో అనుభవం పొందిన విద్యార్థులు ఏవస్తువులోనైనా కంటికి కనిపించని పగుళ్లను గుర్తించవచ్చని చెప్పారు. సదస్సును కళాశాల ఛైర్మన్ కోయిసుబ్బారావు, కార్యదర్శి కోయిశేఖర్, ప్రిన్సిపల్ పి.బాబు, మెకానికల్ విభాగాధిపతి రామకోటయ్య పర్యవేక్షించారు.

విద్యార్థులకు వివరిస్తున్న కోస్టల్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ ఎండీ ఇంద్రసేన

**Workshop on "NDT' Methods and its Applications by N. Indrasen and P. Naresh, Coastal Engineering and Solutions Limited.**